بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 11.04.2025 (Telugu)**

# ఘజ్వ ఖైబర్, ఘజ్వ జాతుర్రికా నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 11.04.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ
نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

ఘజ్వ ఖైబర్ (యుద్ధం) తర్వాతి సంఘటనలు ప్రస్తావించబడుతున్నాయి. వీటిలో తైమా ప్రజల సంధి సంఘటన కూడ ఉంది. తైమా మదీనా నుండి సిరియా రహదారిలో ఒక ప్రఖ్యాత నగరం. తైమా ప్రజలు స్వయంగా మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరై సంధికి ప్రతిపాదించెను. దానిని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆమోదించిరి. తైమా యూదులు తమ ఆస్తి, పాస్తులతో సహా తమ ప్రాంతంలో ఉండ వచ్చునని అనుమితించిరి. ఇదే సందర్భంన ఫజ్ర్ నమాజ్ ఆలస్యంగా సలిపిన ప్రస్తావన లభిస్తుంది. దాని వివరాలు ఇట్లు గలవు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలిసి ఖైబర్ యుద్ధం నుండి తిరిగి వస్తుండగా రాత్రి పూట ప్రయాణం చేశారు. అనంతరం వారి సల్లల్లాహు అలైహి వసల్లంకు నిద్ర రాగా మదీనాకు సమీపంలో విశ్రాంతి కొరకు విడిది చేశారు. అనంతరం బిలాల్ (రజి)తో ఇట్లనిరి. నేటి రాత్రి నువ్వు మా నమాజ్‌ను రక్షించు. నిద్ర రావద్దని హజ్రత్ బిలాల్ (రజి) అదనపు నమాజ్ చదువుతుండిరి. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, అనుచరులు నిద్రకు ఉపక్రమించిరి. ఫజ్ర్ సమయం సమీపించినప్పుడు హజ్రత్ బిలాల్ (రజి) తమ సవారీకి ఒరిగిరి. కావున బిలాల్ (రజి) కూడ నిద్రలోకి జారుకొనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు అనుచరులలోని ఎవ్వరు నిద్ర నుండి లేవలేదు, హజ్రత్ బిలాల్ (రజి) కూడ నిద్ర లేవ లేదు. చివరికి వారిపై ఎండ పడెను. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అందరికంటే ముందు నిద్ర లేచిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆందోళన చెందిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం బిలాల్ (రజి)ను ప్రశ్నించిరి. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి నుండి బయలు దేరాలని ఆదేశించిరి. కొంచెం దూరం ప్రయాణించిన తర్వాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం వుజూ చేసుకొని, ఫజ్ర్ నమాజ్ సామూహికంగా సలిపిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నమాజ్‌ను మరచి పోయిన తర్వాత గుర్తుకొచ్చినప్పుడు దానిని సలుపవలెను. ఎందుకనగా నన్ను గుర్తు చేసుకొనుటకు నమాజ్‌ను స్థాపించండని అల్లాహ్ తఆలా ఆదేశించెను.

హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మదీనాకు తిరిగి వస్తుండగా ప్రజలు గట్టిగా తక్బీరాత్ చదువుతుండిరి. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. తమ స్వరాలను తగ్గించండి. మీరు చెవిటి వాడిని లేదా సమక్షంలోని ఉనికిని పిలవడం లేదు.

హిజ్రీ 7వ సం॥ ముహర్రం నెలలో మొదలైన ముస్లింల ఈ ప్రయాణం అల్లాహ్ తఆలా శుభాలు, సఫలములను సమకూర్చుకొంటూ సఫర్ నెల చివర్లో లేదా రబీఉల్ అవ్వల్ ఆరంభంలో తిరిగి చేరుకోవడంతో పూర్తి అయ్యెను.

ఖైబర్ యుద్ధ విజయం తర్వాత ముస్లింల హితం కొరకు చాలా ఫలితాలు వెలువడెను. వెలువడిన వాటిలో

ఒక ప్రాథమిక ఫలితం ఏమనగా అరబ్‌లో చుట్టు ప్రక్కల ఉన్న అనేక తెగలు ముస్లింలకు వ్యతిరేకంగా కుట్రలు, కుతంత్రాల సంకల్పం కలిగి ఉండిరి. అటువంటి వారు భయానికి లోనైరి. చాలా తెగస్తులు తామంతట తామే సంధికి ముందుకు వచ్చిరి. కొందరు విధేయత వహించుటలోనే మేలని భావించిరి. ఇంకా ఖైబర్ విజయం వలన లభించిన మరో పెద్ద ఫలితమేమనగా ద్వీపం వలె నున్న అరబ్‌లో యూదుల శక్తి అంతమై పోయెను. ఈ విజయం వలన మదీనాలోని ముస్లింల ఆర్థిక స్థితిపై అద్భుత సానుకూల ప్రభావం పడెను. ఖైబర్ విజయం తర్వాత మాకు కడుపు నిండా భోజనం లభించేదని హజ్రత్ ఆయిషా (రజి)తో సహా అనేక అనుచరులు తెలిపారు.

దీని తర్వాత జాతుర్రికా యుద్ధ ప్రస్తావన గలదు. ఈ యుద్ధానికి ఈ పేరు రావడానికి కారణం ఏమనగా ఈ ప్రాంతంలో ఒక చెట్టు లేదా పర్వతముండేది. దాని వలన ఈ యుద్ధానికి ఈ పేరు వచ్చెను. ఇంకా మరో కారణం ఇట్లు ప్రస్తావించబడెను. ఈ యుద్ధంలో అనుచరుల వద్ద సవారీలు చాలా తక్కువ ఉండెను. ప్రయాణ కఠినత్వం, రాళ్లు, రప్పలతో కూడి దారిలో నడిచినందున అనుచరుల పాదాలు గాయపడెను. కావున పాత బట్టలను తమ గాయలకు కట్టుకొనేవారు. బట్టల పట్టీలను రికా అంటారు. అందుకే ఈ యుద్ధానికి ఈ పేరు వచ్చెను.

ఈ యుద్ధ తేదీలో విభేదముంది. చరిత్ర మొదలగు పుస్తకాలలో దీని తేదీ 4 లేదా 5 హిజ్రి సం॥ అని వ్రాయబడెను. కాని ఒక గట్టి సాక్ష్యం ఆధారంగా దీనిని ఖైబర్ యుద్ధం తర్వాత హిజ్రీ 7వ సం॥ అని నిర్ణయించిరి. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) కూడ తమ నోట్స్‌లలో దీనిని ఖైబర్ యుద్ధం తర్వాత 7వ హిజ్రీ అని వ్రాశారు. ఈ యుద్ధ కారణం ఇట్లుండెను. నజద్ ప్రాంతంలో కొందరు దొంగలు ప్రయాణికులను ఇబ్బంది పెట్టేవారు. వారిని అదుపు చేయట కష్టమగుతుండెను. ఈ యుద్ధంనకు మరో కారణం కూడ చెప్పుకుంటారు. అనగా వ్యాపారస్తుడు మదీనాకు వచ్చెను. సాలబ ప్రజలతో పాటు మరి కొన్ని తెగస్తులు ముస్లింలకు విరుద్ధంగా సైన్యం సిద్ధం చేస్తున్నారని అతని ద్వారా మదీనా ప్రజలకు సమాచారమందెను. ఈ వార్త మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగా ఈ యుద్ధం కొరకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం సంకల్పించిరి. 4 వందలు, 7 వందలు లేదా 8 వందల అనుచరులతో వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఈ యుద్ధం కొరకు బయలు దేరిరి.

ఈ యుద్ధంలో సలాతుల్ ఖౌఫ్ (భయం గుప్పిట్లో సలుపు నమాజ్) ప్రస్తావన కూడ లభిస్తుంది. హజ్రత్ జాబిర్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నఖల్ నుండి జాతుర్రికా బయలు దేరిరి. అక్కడ ఘత్ఫాన్ సైన్యంకు తారస పడిరి. కాని ఎలాంటి యుద్ధం జరగలేదు. కాని ఎదురెదురుగా రావడంతో దాడి జరిగే ప్రమాదం ఏర్పడెను. ఇంతలోనే నమాజ్ సమయం అయినందున వారు సల్లల్లాహు అలైహి వసల్లం సలాతుల్ ఖౌఫ్ సలిపిరి. అనగా సగం మంది ఈ నమాజ్‌లో పాల్గొన్న తర్వాత వెనక్కి జరుగుతారు. అప్పుడు మిగతా ప్రజలు ముందుకు వచ్చి వారి సల్లల్లాహు అలైహి వసల్లంతో నమాజ్ చదివినారు. ఈ నమాజ్ ప్రస్తావన అన్నిసా అధ్యాయంలో గలదు. ఇటువంటి భయాందోళన సమయంలో ఎలా నమాజ్ సలుపవలెనో వివరించబడెను. బుఖారీ విశ్లేషకులు అల్లామా బద్రుద్దీన్ ఐనీ ఇట్లు వ్రాశారు. సలాతుల్ ఖౌఫ్ గురించి మొదటి సారి ఎప్పుడు ఆదేశం అందెననే విషయంలో విభేదాలు గలవు. అధిక ఉలమాల అభిప్రాయమేమనగా జాతుర్రికా యుద్ధంలో మొదటి సారి ఈ నమాజ్ సలుపబడెను. కాని దీని ఆదేశం ఎప్పుడు అవతరించెననే విషయంలో ఉలమాల మధ్య విభేదం గలదు. ఒకరు దీని ఆదేశం 4వ సం॥లో అని, మరొకరు 5వ సం॥లో అని, ఇంకొకరు 6వ సం॥లో అని, మరొకరు 7వ హిజ్రీ సం॥లో అని పేర్కొన్నారు. 15 రోజుల ఈ ఉద్యమం తర్వాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరుగు ప్రయాణమైరి.

ఈ యుద్ధంను మహిమల యుద్ధం అని కూడ అంటారు. వారి సల్లల్లాహు అలైహి వసల్లంపై ఒక శత్రువు ఖడ్గం లేపిన సంఘటన కూడ ఇదే యుద్ధంలో సంభవించెను.

ఈ యుద్ధంలో ఒక పక్షి సంఘటన కూడ సంభవించెను. దీని వివరాలిట్లు గలవు. ఈ యుద్ధంలో అనుచరుల

లోని ఒక వ్యక్తి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక పక్షి పిల్లను తీసుకొచ్చెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతని వైపు చూస్తుండిరి. ఇంతలోనే ఆ పిల్ల పక్షి తల్లి లేదా తండ్రి ఎదో ఒకటి ఆ అనుచరుని ముందట స్వయంగా పడిపోయెను. అనగా తనను ఆ అనుచరునికి అర్పించెను. ప్రజలు ఈ దృశ్యాన్ని విచిత్రంగా తిలకిస్తుండిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఈ పక్షిపై మీరు ఆశ్చర్య పడుతున్నారా. మీరు పక్షి పిల్లను పట్టుకున్నారు. కావున ఆ పిల్లను విడిచిపించుటకు ఈ పక్షి తనను తాను మీకు అప్పగించెను. అల్లాహ్ ప్రమాణంగా! ఈ పక్షి తన పిల్లపై చూపించే కరుణ కంటే ఎక్కువ కరుణ అల్లాహ్ మీపై చూపిస్తాడు.

ఇదే విధంగా ఈ యుద్ధంలో ఒక మతిస్థిమితం లేని బాలునికి స్వస్థత లభించిన సంఘటన కూడ ప్రస్తావించ బడెను. ఒక గ్రామీణ మహిళ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లనెను. ఇతడు నా కుమారుడు. ఇతనికి పిచ్చి పట్టినది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ నోటి లాలాజలంను ఆ బాలుని నోట్లో వేసి, మూడు సార్లు ఇట్లనిరి. ఓ అల్లాహ్ శత్రువు! ఇతని నుండి దూరం వెళ్లిపో, నేను అల్లాహ్ ప్రవక్తను. అనంతరం ఇట్లు ఆదేశించిరి. ఈ బాలున్ని తీసుకెళ్లుము. ఇక ముందు మరెన్నడు ఇతనికి ఈ బాధ కలుగదు.

హ్రజత్ జాబిర్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఈ యుద్ధంలో అల్బ బిన్ జైద్ అన్సారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు మూడు గుడ్లు తెచ్చిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ జాబిర్! ఈ గుడ్లను తీసుకెళ్లి వంట చేయుము. జాబిర్ (రజి) ఇట్లనిరి. ఆ గుడ్లను తీసుకెళ్లి నేను వంట చేశాను. అనంతరం రొట్టెలను వెతికినాను. కాని లభించలేదు. కావున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు వారి సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు రొట్టెలు లేకుండానే ఆ గుడ్లను భుజించడం మొదలు పెట్టిరి. వారు పుష్కలంగా భుజించిన తర్వాత కూడ పాత్రలో ఆ గుడ్లు అలాగే ఉండెను. అనంతరం చాలా మంది అనుచరులు (రజి) కూడ వాటిని భుజించిరి. తర్వాత మేము అక్కడి నుండి బయలు దేరాం.

ఇదే ప్రయాణంలో ఒక ఒంటె మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వేగంగా వచ్చి అరవడం మొదలు పెట్టెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఈ ఒంటె ఏమి చెప్పిందో మీకు తెలుసా? ఇది తన యజమాని గురించి ఫిర్యాదు చేస్తున్నది. దీనితో అతడు అనేక సంవత్సరాల నుండి సేవ తీసుకుంటున్నాడు. కాని ఇప్పుడతడు దీనిని వధించాలని సంకల్పిస్తున్నాడు. దీని యజమానితో ఈ ఒంటెను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొనుగోలు చేసి అరణ్యంలో మేపుటకు వదిలి పెట్టిరి.

ఇదే యుద్ధంలో హ్రజత్ జాబిర్ (రజి) ఒంటె తప్పిపోయెను. వారు (రజి) ఇట్లు వేడుకొనిరి. రాత్రి చీకటిలో నా ఒంటె తప్పి పోయెను. దాన్ని వెతుకుతు నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం దగ్గరి నుండి వెళ్లాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించడంతో నా ఒంటె తప్పి పోయిందని చెప్పాను. నీ ఒంటె ఫలానా చోట ఉన్నది, అక్కడికి వెళ్లి తీసుకో అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. జాబిర్ (రజి) ఇట్లు తెలిపిరి. అక్కడికి వెళ్ళి చూడగా నా ఒంటె దొరకలేదు. నేను తిరిగి వచ్చాను. మరల వెళ్లమని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. నేను మరల అక్కడికి వెళ్లాను కాని ఒంటె లభించలేదు. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం దయతలచి నా వెంట అక్కడికి వచ్చిరి, చివరికి మేము ఒంటె వద్దకు చేరుకున్నాం. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఒంటెను నాకు అప్పగించిరి.

ఇలా ఈ యుద్ధంలో అనేక మహిమల ప్రస్తావన గలదు. ఉదా॥ ఇదే యుద్ధంలో హ్రజత్ జాబిర్ (రజి) ఒంటె నెమ్మదిగా నడుస్తుండెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని నీళ్లు తీసుకొని, వాటిపై ఊది ఆ

ఒంటె నడుము, తల, వీపుపై చల్లిరి. అనంతరం ఒక కఱ్ఱతో ఆ ఒంటెను పలుమార్లు కొట్టిరి. తద్వారా ఆ ఒంటె వేగంగా నడవసాగెను.

ఇదే విధంగా ఈ యుద్ధంలో ఒక బిందెలో నీళ్లు అధికమై, మహిమాన్వితంగా శుభం కలిగిన సంఘటన కూడ లభిస్తుంది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా వెలువడిన ఇలాంటి మహిమల గురించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి.

దైవంతో సంబంధం ఏర్పడిన తర్వాత కొన్ని సార్లు మానవునితో మానవ శక్తులకతీతమైన విషయాలు వెలువడుతాయి. అవి దైవ శక్తుల రూపంలో ఉంటాయి. స్వంత అధికారంతో అనేక మహిమలను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చూపించారు. అవి దుఆల (ప్రార్థనల) వలన వెలువడలేదు. ఉదా॥ మన ప్రవక్తల నాయకులు, ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం బద్ర్ యుద్ధంలో కొన్ని కంకర రాళ్లను తమ పడికిలో తీసుకొని అవిశ్వాసులపై విసిరారు. ఆ పిడికిలిని ఏదేని దుఆతో కాకుండా తమ స్వంత ఆధ్యాత్మిక శక్తితో విసిరారు. కాని ఆ పిడికిలి దైవ శక్తిని చూపి శత్రువుల సైన్యంపై మహిమాన్వితంగా ప్రభావం చూపెను. వారిలోని ప్రతి ఒక్కరి కండ్లపై దీని ప్రభావం పడెను. వారందరు అంధుల వలె మారిరి. తద్వారా ఎంత గందరగోళ, ఇబ్బందికర పరిస్థితి ఏర్పడెననగా స్పృహ కోల్పోయిన వారి వలె పారిపోవడం మొదలు పెట్టిరి. ఇదే మహిమను సూచిస్తు వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా ఈ సూక్తిలో ఇట్లు తెలిపెను. وَمَا رَمَيْتَ إِذْ رَمَيْتَ وَلٰكِنَّ اللّٰهَ رَمٰى అనగా రాళ్ళు నీవు విసరలేదు. అల్లాహ్ విసిరి వుండెను. అనగా దీని వెనుక దైవశక్తి పని చేస్తుండెను. మానవ శక్తికి ఇది సాధ్యం కాదు.

ఇలాగే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరో మహిమ చంద్రుడు ముక్కలగుట కూడ ఇదే దైవ శక్తితో బహిర్గతమయ్యెను. ఏదేని దుఆ దానికి తోడుగా లేకుండెను. ఎందుకనగా అది దైవ శక్తితో నిండి ఉన్న వేలు సంజ్ఞతో సంభవించెను. ఇలాంటి ఇంకా అనేక మహిమలు కూడ సంభవించినవి. వాటిని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వంత అధికారంతో ప్రదర్శించారు. వాటితో దుఆ లేకుండెను. అనేకసార్లు కొద్ది నీళ్లు ఒక పాత్రలో ఉండగా తమ వ్రేల్లను ఈ నీటిలో పెట్టి వాటిని ఎంత ఎక్కువ చేశారనగా మొత్తం సైన్యం, ఒంటెలకు, గుర్రాలకు ఆ నీరు సరిపోయెను. అయినను ఈ నీరు ముందున్నంత మోతాదులోనే ఉండెను. అనేక సార్లు మూడు, నాలుగు రొట్టెలపై తమ హస్తం వాల్చగా ఆకలి, దప్పికతో ఉన్న వేలాది మంది పుష్కలంగా భుజించిరి, త్రాగిరి. మరికొన్ని సార్లు కొద్ది పాలకు తమ పెదవులతో శుభం కలిగించి ఒక సమూహాం ఆకలిని దానితో తీర్చిరి. ఇలాగే కొన్నిసార్లు ఉప్పు నీటితో ఉన్న బావిలోని నీటిలో తమ నోటి లాలాజలం వేసి ఆ నీటిని అతి తియ్యగా చేశారు. ఇంకొన్ని సార్లు తీవ్ర వ్యాధిగ్రస్తులపై తమ హస్తం వాల్చి వారికి స్వస్థత కల్పించిరి. కొన్నిసార్లు యుద్ధం చేస్తున్నప్పుడు కండ్ల గుండ్లు బయట పడగా తమ చేతితో శుభం కలిగించి వాటిని చక్కదిద్దిరి. ఇలాగే ఇంకా చాలా పనులను తమ స్వంత శక్తితో ప్రదర్శించారు. వాటికి తోడుగా ఒక దైవ రహస్య శక్తి ఉండెను. అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వఅలా ఆలి ముహమ్మదిన్ వబారిక్ వసల్లిమ్ ఇన్నక హమీదుమ్ మజీద్.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ